

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- జిల్లాలో పట్టభద్రుల ఓటర్లు 61,633 మంది, ఉపాధ్యాయ ఓటర్లు 5,391 మంది
- అభ్యర్థులు 49 మంది పట్టభద్రులకు, 12 మంది ఉపాధ్యాయులకు... - కలెక్టర్ పి.కోటేశ్వర రావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ఈ నెల 13న పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ అనంతపురంలోను, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కౌంటింగ్ కర్నూలులో జరుగుతుందని తెలిపారు. కర్నూలు జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 74 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 27 పోలింగ్ కేంద్రాలు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కర్నూలు, నంద్యాల జిల్లాలలో 6 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. పట్టభద్రుల ఓటర్లు 61,633 ఉన్నారని, ఉపాధ్యాయ ఓటర్లు 5,391 మంది ఉన్నారని , స్థానిక సంస్థల ఓటర్లు 1178 మంది ఉన్నారని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లకు 93శాతం, టీచర్స్ ఓటర్లకు 89శాతం స్థానిక సంస్థల ఓటర్లకు 100 శాతం ఓటర్ స్లిప్స్ పంపిణీ చేశామన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు 74 మంది పిఒలు, 74 మంది ఎపిఒలు,148 మంది ఒపి ఒలను నియమించామన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు 27 మంది పిఒలు, 27 మంది ఎపిఒలు, 54 మంది ఒపిఒలను నియమించామన్నారు. రిజర్వులో 34 మంది పిఒలు, 34 మంది ఎపిఒలు, 68 మంది ఒపిఒలు రిజర్వులో ఉంచామన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు 6 మంది పిఒలు, 6 మంది ఎపిఒలు, 12 మంది ఒపిఒలను నియమించగా ఒక పిఒ, ఒక ఎపిఒ ముగ్గురు ఒపిఒలను రిజర్వులో ఉంచామన్నారు. కాగా అన్ని పోలింగ్ స్టేషన్లకు ఒక్కొక్కరు చొప్పున 107 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని, 22 మంది మైక్రో అబ్జర్వర్లను రిజర్వులో ఉంచామని కలెక్టర్ వివరించారు. వారందరికీ ఎన్నికల విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు పంపామని తెలిపారు. ఎన్నికలు జరిగే ప్రాంతాలను 16 రూట్లుగా విభజించి 16 మంది జోనల్ ఆఫీసర్లను, 17 మంది రూట్ ఆఫీసర్లను నియమించామన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి 49 మంది అభ్యర్థులు, టీచర్స్ ఎమ్మెల్సీకి 12 మంది అభ్యర్థులు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీకి ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉన్నారన్నారు. డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ సెంటర్లను మూడు రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఆదోనిలో సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, కర్నూలులో సిల్వర్ జూబ్లీ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, పత్తికొండలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ సెంటర్ లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇక్కడే స్ట్రాంగ్ రూమ్ లను కూడా ఏర్పాటు చేశామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ కర్నూలు నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో జరుగుతుందని పేర్కొన్నారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ బాక్సులను పటిష్ఠ బందోబస్తు నడుమ అనంతపురం కౌంటింగ్ సెంటర్‌కు పంపిస్తామన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లలో సిసి కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. పొలిటికల్ పార్టీల ప్రతినిధులు స్ట్రాంగ్ రూమ్ పరిధిలో ఉండే అవకాశం కూడా కల్పించామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, 56 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో వీడియోగ్రఫీ కూడా ఏర్పాటు చేశామన్నారు. జిల్లా అంతటా పోలింగ్ కు 48 గంటలు ముందు అనగా 11 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 13 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు, కౌంటింగ్ రోజు 16న కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో డ్రై డే డిక్లేర్ చేశామన్నారు. ఈ సమయంలో ఎలాంటి మద్యం షాపులు తెరవకుండా కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ నెల 13 వ తేదీ పోలింగ్, 16న కౌంటింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ సెంటర్లు, కౌంటింగ్ సెంటర్లకు వినియోగించే భవనాలు, విద్యా సంస్థలకు పబ్లిక్ హాలిడే ప్రకటించామన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 6 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఈ నెల 13న ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్‌ను కర్నూలు నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్‌కు సంబంధించి ప్రతి అభ్యర్థి ఒక కౌంటింగ్ ఏజెంట్ ని నియమించుకోవచ్చన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌లో గుర్తులు ఉండవని, అభ్యర్థుల పేరుకు ఎదురుగా అంకెల తోనే ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. ఒకటి అని కానీ, ఇంగ్లీష్ లో కూడా వన్ అని కాని రాయకూడదన్నారు. ప్రాధాన్యతా క్రమంలో అభ్యర్థులందరికీ ఓటు వేయవచ్చునని సూచించారు. ఒకరికి ఒక ప్రాధాన్యతా సంఖ్యను మాత్రమే వేయాలన్నారు. నచ్చిన ఎవరో ఒక అభ్యర్థికి తప్పనిసరిగా 1వ నెంబరు వేయాల్సి ఉంటుందన్నారు. ఎవరికైనా 1వ ప్రాధాన్యతా ఓటు వేసిన తరువాత ఇష్టం లేకపోతే, మిగిలిన అభ్యర్థులకు ఓటువేయకుండా వదిలేయవచ్చునన్నారు. అడిషనల్ ఎస్పి ప్రసాద్ మాట్లాడుతూ కర్ణాటక, తెలంగాణ సరిహద్దుల్లో 12 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, ప్రతి మండలంలో ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశామని, బందోబస్తు కోసం 1124 మందిని పోలీసులను నియమించామని తెలిపారు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వర రావు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులకు పరిస్థితి అనుకూలం

- పోతుల నాగరాజుకు అన్ని వర్గాలు మద్దతు
- కత్తి నరసింహారెడ్డికి ఉపాధ్యాయ సంఘాలు బాసట
- కాంగ్రెస్, జనసేన సంపూర్ణ మద్దతు
- పిడిఎఫ్ అభ్యర్థులకు రెండో ప్రాధాన్యత ఓటుకు టిడిపి నిర్ణయం

ప్రజాశక్తికర్నూలు కలెక్టరేట్

పశ్చిమ రాయలసీమ, పట్టభద్రులు, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం శనివారంతో ముగిసిన నేపథ్యంలో పిడిఎఫ్ అభ్యర్థులకు పరిస్థితి అనుకూలంగా ఉందని ప్రచారం సాగింది. 13న జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో పిడిఎఫ్ కూటమి పట్టభద్రులు, టీచర్లు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే అన్ని వర్గాలు జేజేలు పలికాయి. మరోపక్క కాంగ్రెస్, జనసేన పార్టీలు కూడా పిడిఎఫ్ కూటమికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అధికార పార్టీని ఓడించడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ కూడా రెండో ప్రాధాన్యత ఓటు పిడిఎఫ్ కూటమికి వేయాలని తీర్మానించింది. ఇలా అన్ని వైపుల నుంచి పిడిఎఫ్ అభ్యర్థులకు సానుకూల పవనాలు వీస్తున్నాయి. పట్టభద్రుల స్థానానికి పిడిఎఫ్ కూటమి తరపున డాక్టర్ పోతుల నాగరాజు, ఉపాధ్యాయ మండల స్థానానికి కత్తి నరసింహారెడ్డికి బరిలో ఉన్నారు. ఇప్పటికే గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారంలో అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులతో పాటు ఇతర స్వతంత్ర అభ్యర్థుల కంటే ప్రచారంలో పిడిఎఫ్ అభ్యర్థులు ప్రచారంలో కూడా ముందున్నారు. ప్రచారం లో వారికి అన్ని వర్గాలు సంపూర్ణంగా మద్దతు ప్రకటించాయి. అధికార ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు ఉన్నత వర్గాలకు చెందిన వారిని బరిలో నిలపగా పిడిఎఫ్ సామాజికంగా వెనుకబడిన తరగతులు నుండి వచ్చిన వ్యక్తి పోతుల నాగరాజును బరిలో దింపింది. గత 30 యేళ్లుగా విద్యార్థి ఉద్యమాల నుండి మొదలుకొని అనేక సామాజిక ఉద్యమాల్లో ఆయన చురుకైన పాత్ర పోషించారు. రాయలసీమ సమగ్ర అభివృద్ధికి సాగిన పోరాటంలో కూడా కీలకంగా వ్యవహరించారు. ఆయన అభ్యర్థిత్వానికి దాదాపుగా 200 ప్రజా సంఘాలకు పైగా మద్దతు ప్రకటించారు. నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు ఆయనకు బాసటగా నిలిచాయి. ఇతర అభ్యర్థుల కంటే ప్రచారంలో ముందున్నారు. పిడిఎఫ్ బలపరిచిన మరో అభ్యర్థి ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి కూడా అనేక సంవత్సరాలు పాటు ఉపాధ్యాయ ఉద్యమాల్లో భాగస్వామ్యం అయ్యారు. ప్రస్తుతం ఆయన సిట్టింగు ఎమ్మెల్సీ కూడా ...పిడిఎఫ్ తరపున మండలిలో అనేక ప్రజా వ్యతిరేక విధానాలపై గల మెత్తారు. యుటిఎఫ్, ఎస్‌టియు, ప్రయివేటు ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం, కెజిబివి ఉపాధ్యాయులు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మద్దతు పలికారు. ఇప్పటికే ప్రచారంలో పిడిఎఫ్ కూటమి అభ్యర్థులు దూసుకుపోవడంతో వారు గెలుపుకు ఎక్కువ అవకాశాలున్నాయని చర్చనడుస్తోంది.

ముగిసిన ప్రచార పర్వం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు ఈనెల 13న పోలింగ్ జరగనుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లను చేస్తున్నారు. వీటికి సంబంధించిన ప్రచార పర్వం శనివారం సాయంత్రానికి ముగిసింది. పిడిఎఫ్, ప్రజాసంఘాలు బలపరిచిన అభ్యర్థులు ప్రచారంలో ముందంజలో దూసుకు వెళ్లారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి ప్రచారంలో ముందుకు సాగారు. పోతుల నాగరాజు జిల్లాలోని పలు ప్రాంతాల్లో, పాఠశాలలు, కళాశాలల్లో పర్యటించి సిబ్బందిని ఓట్లు అభ్యర్థించారు. న్యాయవాదులను కూడా కలిసి ఓట్లు అడిగారు. దీంతోపాటు జిల్లా వ్యాప్తంగా ఆయన తరపున ప్రజాసంఘాల నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కత్తి నరసింహారెడ్డి తరపున పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు.

గ్యాస్ ధర పెంపుపై నిరసనాగ్రహం

వంట గ్యాస్ ధర అంతకంతకూ మండుతూనే పోతోంది. కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం పేరుతో గ్యాస్ సిలిండర్ ధర పెంచుతూ పోతుండడంతో సామాన్యులపై భారం పడుతూనే ఉంది. గ్యాస్ ధర మరో సారి రూ.50 పెంచడంతో మొన్నటి దాకా రూ.1108 ఉన్న గృహ వినియోగానికి వాడే 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర ఏకంగా రూ.1158కి చేరింది. సామాన్యులపై గ్యాస్ భారం పెరిగింది. గ్యాస్ ధర పెంపుపై నిరసనాగ్రహం వ్యక్తమయింది. సిపిఎం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపడాన్ని ఎండగట్టారు. ఆయా ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్లతో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

ఎన్నికలకు ఏర్పాట్లు

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలతో పాటు ఉమ్మడి కర్నూలు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కర్నూలు జిల్లావ్యాప్తంగా 66 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఈనెల 16న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

భానుడి ప్రతాపం

మార్చి మొదటి వారంలోనే భానుడు భగభగలాగుతున్నాడు. జిల్లాలో వేసవి తీవ్రత ఆరంభమైంది. గత వారం రోజుల నుంచి ఎండ తీవ్రరూపం దాల్చింది. పగటి పూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది 3 డిగ్రీల మేర పెరిగింది. మార్చి తొలి వారంలోనే ఇంత తీవ్రంగా ఎండలు కాస్తుంటే రాబోయే రోజుల్లో ముఖ్యంగా ఉగాది నుంచి మే నెలాఖరు వరకు ఎండలు ఎంత భయంకరంగా ఉంటాయోనని జిల్లా వాసులు భయపడుతున్నారు.

37 కేజీల వెండి పట్టివేత

- వాటి విలువ సుమారు రూ.25 లక్షలు
- 4వ పట్టణ సిఐ శంకరయ్య వెల్లడి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీలో భాగంగా సుమారు 37 కిలోల 750 గ్రాముల వెండి ఆభరణాలను ఎలాంటి బిల్లులు లేకుండా తరలిస్తుండగా ఓ వ్యాపారి నుండి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని నాలుగో పట్టణ సిఐ శంకరయ్య తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. కర్నూలు జిల్లా ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు, కర్నూలు టౌన్ డిఎస్‌పి మహేష్, కర్నూల్ 4 వ పట్టణ సిఐ పి.శంకరయ్య, ఎస్ఐ రామయ్య ఆధ్వర్యంలో శనివారం తెల్లవారు జామున 5 గంటలకు కర్నూలు టౌను ఎపిఎస్‌టిఆర్‌టిసి బస్టాండ్‌లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. తమిళనాడు రాష్ట్రం సేలం టౌన్‌కు చెందిన కుమార్ జ్యూయల్లర్స్ షాపులో పని చేసే గుమస్తాగా బాబు తన ఓనర్ చెప్పిన ప్రకారం కర్నూలు, నంద్యాల జిల్లాలలో బంగారు షాపులకు తరలించేందుకు ఎలాంటి బిల్లులు లేని 37.750 కేజి ల వెండి కాళ్ళ పట్టిలను 05 ప్లాస్టిక్ కవర్లలో ఉంచుకొని వాటిని రెండు హ్యాండ్ బ్యాగ్‌లలో పెట్టుకొని కర్నూలు బస్టాండులో ఉన్నారు. తనిఖీలో భాగంగా పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. 05 ప్లాస్టిక్ కవర్లలో ఉన్న సుమారు రూ.25,00,000 విలువ కల 37.750 కిలోల వెండి కాళ్ళ పట్టిలను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం సీజ్ చేశారు.

మాట్లాడుతున్న 4వ పట్టణ సిఐ శంకరయ్య

15న మహిళల ప్రదర్శన

- ఐద్వా ప్రజాసంఘాల నిర్ణయం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 2 నుండి 15వ తేదీ వరకు జరుగు కార్యక్రమాలలో భాగంగా మార్చి 15న కర్నూలు నగరంలో స్థానిక జిల్లా పరిషత్తు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు మహిళా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. శనివారం సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.ఎస్.రాధాకృష్ణ అధ్యక్షతన కార్మిక కర్షక భవన్‌లో ప్రజాసంఘాల సమావేశం నిర్వహించినట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు తెలిపారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.అలివేలు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సాయి, చేతి వత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గురు శేఖర్, సిఐటియు నగర నాయకులు రాముడు, సిఐటియు నగర అధ్యక్షులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిఐటియు, ఐద్వా, డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ సంఘాల ఆధ్వర్యంలో మార్చి 15న జిల్లా పరిషత్తు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు మహిళా హక్కుల కోసం ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళల సాధికారత సాధించామని చెప్పుకునే ప్రభుత్వాలు మహిళలకు జరుగుతున్న ఆకృత్యాల గురించి ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. కరోనా సందర్భంగా విద్యార్థినీలు 64 శాతం మంది చదువుకు దూరమైనట్లు లెక్కలు చెబుతున్నాయని వారన్నారు. మహిళా సాధికారత సాధించడం అంటే అన్ని రంగాలలో మహిళలు వృద్ధి సాధించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం మహిళలకు జరుగుతున్న అన్యాయం గురించి ఏమాత్రం మాట్లాడటం లేదని విమర్శించారు. ప్రభుత్వ ఆఫీసులలో, పని ప్రదేశాలలో మహిళలపై వివక్షత, వేధింపులు కొనసాగుతున్నాయని వారన్నారు. వారి హక్కుల సాధన కోసం రాబోవు కాలంలో ప్రజాసంఘాల ఐక్యమత్యంతో పోరాటాలు నిర్వహిస్తాయని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పోతుల నాగరాజును గెలిపించాలి యాదవ చైతన్య వేదిక

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి పోతుల నాగరాజు యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యాదవ చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కంది వరుణ్ యాదవ్ అన్నారు. శనివారం యాదవ చైతన్య వేదిక జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జ్యోతి యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజుకు కాంగ్రెస్, జనసేన పార్టీతోపాటు ప్రతిపక్ష టిడిపి కూడా రెండో ప్రాధాన్యత ఓటు పోతుల నాగరాజుకు వేయాలని అధికార ప్రకటన జారీ చేసిందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు పోతుల నాగరాజు యాదవ్‌కు ఓటు వేసేందుకు బ్యాలెట్ పేపర్లో 27వ సీరియల్ నెంబర్ ఎదురుగా 1 నెంబర్ వేయాలన్నారు. అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాజ్ పార్టీ జిల్లా నాయకులు గౌతమ్ కృష్ణ యాదవ్, యాదవ్ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్,జిల్లా నాయకులు ఓర్వకల్లు మద్దిలేటి యాదవ్, రాష్ట్రకార్యదర్శి నంద కష్ణ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగరాజు యాదవ్

పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించండి

మాట్లాడుతున్న గౌస్ దేశాయ్

సిఐటియు, ఎపి రైతుసంఘం సంఘీభావం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పశ్చిమ రాయలసీమ పటభద్రుల అభ్యర్థి పోతల నాగరాజును, టీచర్ అభ్యర్థి కత్తినరసింహారెడ్డిని గెలిపించాలని కల్లూరు మండలం పెదపాడు గ్రామంలో పట్టభద్రులైన ఓటర్లను ప్రజాసంఘాల నాయకులు గోపి, మద్దిలేటి ,ఏసు రాజు రంగన్న చిన్నతదితరులతో కలిసి ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ పిడిఎఫ్ అభ్యర్థులు సూత్రబద్ధ విధానాలతో శాసనమండలిలో సమస్యలను లేవనెత్తుతూ ప్రజల పక్షాన పోరాడే వారన్నారు. గతంలో పిడిఎఫ్ అభ్యర్థులుగా గెలిసి శాసనమండలిలో విధానాలకు కట్టుబడి పని చేశారని, నిజాయితీకి నిలువుటద్దంగా ఉన్నారని తెలిపారు. పోతుల నాగరాజు తమ ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి సామాన్య ప్రజల కొరకు తమ జీవితాన్ని అంకితం చేసిన వారని ఓటర్లకు తెలిపారు. గ్రామంలో వంద మందికి పైగా ఓటర్స్ ఉన్నారని తమ సంపూర్ణ మద్దతును తెలిపారని రామకృష్ణ, గౌస్‌దేశాయ్ అన్నారు. తక్షణమే మంచినీటి సమస్య పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. మునిసిపాలిటీ మంచినీటి లారీ వచ్చినప్పుడు ప్రజలు సిగపట్లు పట్టే పరిస్థితి ఉందని, గ్రామంలో దారుణమైన పరిస్థితి ఉందన్నారు. తక్షణమే గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రైతు సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న అబ్దుల్ దేశాయి, తదితరులు

కర్నూలు కార్పొరేషన్ : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్‌దేశాయి కోరారు. కర్నూలు పాతబస్తీలోని సూర్జిత్ భవన్‌లో బూత్ కన్వీనర్ల, వార్డు భాద్యుల సమవేశం ముహమ్మద్ షరీఫ్ అధ్యక్షతన నిర్వహించారు. డి.గౌస్‌దేశాయి, సిఐటియు నగర ఉపాధ్యక్షులు ఎం. రాజశేఖర్ మాట్లాడారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గపు అభ్యర్థి పోతుల. నాగరాజుకు రోజురోజుకు విపరీతంగా మద్దతు పెరుగుతుందన్నారు. జనసేన, కాంగ్రెస్, టిడిపి పరస్పర సహకారంతో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక ప్రజా సంఘాల మద్దతుతో నిలబడిన మన మేధావి ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజును పట్టభద్రుడు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పిడిఎఫ్ అభ్యర్థుల తరుపున విస్తృత ప్రచారం

కర్నూలు కార్పొరేషన్: పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని పాతబస్తీలోని 9, 11 వార్డులలో ని ఓటర్లను సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి అబ్దుల్ దేశాయ్ ఆధ్వర్యంలో అభ్యర్థించారు. ఉద్యమాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రాడ్యుయేట్స్ అభ్యర్థులు పశ్చిమ రాయలసీమ నుండి పి నాగరాజు, ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి పోటీ చేస్తున్నారు. వారిని ఉద్యోగ కార్మిక ఉపాధ్యాయ ప్రజా సంఘాలు బలపరుస్తున్నాయి.

గూడూరులో ప్రచారం : పిడిఎఫ్ అభ్యర్థులు డాక్టర్ పోతుల నాగరాజును, కత్తి నరసింహారెడ్డి గార్లను గెలిపించాలని కోరుతూ గూడూరులో మోడల్ స్కూల్లో, ఇంటింటి తిరిగి సిఐటియు, ఎఐటియుసి నాయకులు, ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి జె. మోహన్, ఎఐటియుసి మండల నాయకులు శ్రీనివాసులు ప్రచారంలో మాట్లాడుతూ ఉద్యమనాయకులను గెలిపించాలని కోరారు.

క్రిష్టగిరిలో: క్రిష్ణగిరి మండలం క్రిష్ణగిరి గ్రామం గ్రామాల్లో పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజు గెలుపుకోసం ఆయా ప్రజా సంఘాలు ప్రచారం జోరుగా సాగించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జె నాగేశ్వరరావు నాయకులు మధు, వెంకట రాముడు, ఉరుకుందు, కెపిఎస్ నాయకులు బజారి ప్రచారంలో పాల్గొన్నారు.

45వ డివిజన్లో...

కర్నూలు కార్పొరేషన్ : పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి పోతుల నాగరాజు, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి గెలిపించాలని కోరుతూ కర్నూలు నగరం 45వ డివిజన్ నరసింహారెడ్డి నగర్‌లో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి సి.గురుశేఖర్, సిఐటియు నాయకులు ప్రసాద్, డివైఎఫ్ఐ నాయకులు ఎస్.హుస్సేన్ బాషలు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

క్రిష్ణగిరిలో ప్రచారం చేస్తున్న నాగేశ్వరావు

పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించండి

తుగ్గలి: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని కోరుతూ తుగ్గలి, మారెళ్ల, రాంపల్లి, రాంకొండ గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, రంగరాజు, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు రంగస్వామి, ప్రతాపు కరపత్రాలను పంపిణీ చేశారు.

తుగ్గలిలో నాగరాజు తరుపున ప్రచారం

ప్రచారం చేస్తున్న గురు శేఖర్

పోరాడే నాయకులనే ఎన్నుకుందాం

కెంగార.మోహన్, రాష్ట్ర అధ్యక్షులు సాహితీస్రవంతి

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

ప్రజలకోసం అక్షరాల్ని రాసే కవులే ప్రజాకవులని, అలాగే ప్రతినిత్యం ప్రజాసంక్షేమమే పరమావధిగా భావించి ప్రజాఉద్యమాలు నిర్మిస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులను శాసనమండలికి పంపాలని సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ అన్నారు. శనివారం కర్నూలులో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పుడు శాసనమండలికి ఐదు ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ స్థానాలకు జరుగుతున్న ఎన్నికల్లో ఉత్తరాంధ్ర అభ్యర్థి డాక్టర్ కె.రమాప్రభ, ప్రకాశం నెల్లూరు చిత్తూరు ఉపాధ్యాయ అభ్యర్థి పి. బాబు రెడ్డి, గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ.వెంకటేశ్వరరెడ్డి, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, గ్రాడ్యుయేట్ అభ్యర్థి పోతుల నాగరాజులకు ఓటింగు అర్హత ఉన్న కవులు కళాకారులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. తమ సంఘం తరపున సదరు అభ్యర్థులకు మద్దతునిస్తున్నామన్నారు.

జగనన్న ఇళ్లను సకాలంలో పూర్తి చేయాలి

ప్రజాశక్తి సి బెళగల్

మండలంలో జగనన్న ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసుకోవాలని ఏఈ సుమంత్ లబ్ధిదారులకు సూచించారు. శనివారం కంభదహాల్ లో పరిశీలించి నిర్మాణాల్లో అలసత్వం తగదని అన్నారు. సకాలంలో పూర్తి చేసుకొంటే సకాలంలో బిల్లులు అందుకోంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రంగన్న కూడా ఉన్నారు.

నులి పురుగుల నివారణను చర్యలు

ప్రజాశక్తి-సి బెళగల్

మొదటి నులి పురుగుల దినోత్సవం సందర్భంగా నివారణ కార్యక్రమాలు పక్కడ్బందీగా చేపట్టాలని ఇఒఆర్‌డి సందీప్ సంబందించిన అధికారులకు సూచించారు. శనివారం పరిషత్ కార్యాలయంలో సమీక్షించి మాట్లాడారు. ప్రస్తుతం ప్రతి పాఠశాలలో 1- 19 ఏళ్ల లోపు వారందరిని సమీకరించి మందులను వేయాలని కోరారు. వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

మేధావుల సభలో ప్రశ్నించే గొంతుక అవసరం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మార్చి 13 న జరిగే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 12 సంఘాల ఉమ్మడి అభ్యర్థి ,యుటిఎఫ్ సంఘం రెండవ ప్రాధాన్యతను ఇస్తున్న అభ్యర్థి డాక్టర్ చామల అనిల్ వెంకట ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు హృదయ రాజు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇస్మాయిల్ , ఆనందం శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయ, అధ్యాపక మిత్రులు తప్పక తమ ఓటు హక్కును వినియోగించుకొని, గెలిపించవలసిందిగా ఏపిటీఎఫ్ - యూటీఎఫ్ సంఘాలు కోరాయి.

ఎవరిని నమ్మాలో, నమ్మకూడదో
ప్రజలకు తెలిసిపోయింది
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్

ప్రజాశక్తి - చిప్పగిరి

మంత్రి జయరామ్‌ను గజమాలతో సన్మానిస్తున్న వైసిపి నాయకులు పోతురాజు రాముడు

ఎవరి పరిపాలనలో ప్రజలకు న్యాయం జరిగింది అనేది రాష్ట్రంలో ప్రజలందరికీ తెలుసని, అందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా నిలబడ్డారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. శనివారం చిప్పగిరిలో వైసిపి సీనియర్ నాయకులు పోతురాజు రాముడు గృహ ప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి గడపకూ ఏదో ఒక రూపంలో ఆర్థిక లబ్ధి చేకూర్చారని తెలిపారు. జగన్ అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు చూసి పక్క రాష్ట్రాల్లోనూ అమలు చేసేందుకు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు సిద్ధమయ్యారని చెప్పారు. కరోనా కాలంలో కూడా అన్ని తరగతుల వారికి న్యాయం చేసిన ఏకైక వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. ప్రతిపక్షాలు ఏదో ఒక రకంగా ఇబ్బందులు పెట్టడానికి ఎల్లో మీడియా ద్వారా పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అలాంటివేమీ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. అనంతరం మంత్రి జయరామ్‌ను, దేవరగట్టు ఆలయ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులును గజమాలతో సన్మానించారు. వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణ, ఎంపిపి భర్త మారయ్య, వైస్ ఎంపిపి నరసింహులు, సర్పంచులు గోవిందరాజులు, భీమా, మాజీ సర్పంచి డేగలపాడు మల్లికార్జున, ఎంపిటిసి ధర్మేంద్ర, బీసీ రాష్ట్ర నాయకులు రంగస్వామి, హాలహర్వి కన్వీనర్ భీమప్ప, అసెంబ్లీ బూత్ కన్వీనర్ రాజన్న, గురునాథ్, సచివాలయ కన్వీనర్ గిరి, వైసిపి నాయకులు ధనుంజయ, షేకన్నా, గుంతకల్లు సూరి, శ్రీధర్ పాల్గొన్నారు.

సీజనల్ హాస్టళ్ల నిర్వహణపై అసంతృప్తి
- నిర్వాహకులకు నోటీసులు - సంజాయిషీ ఇవ్వకపోతే రద్దుకు చర్యలు
- ఎస్ఎస్ఎ ఎపిసి వేణుగోపాల్

ప్రజాశక్తి - దేవనకొండ

కప్పట్రాళ్లలో హాస్టల్‌ను పరిశీలిస్తున్న వేణుగోపాల్

సీజనల్ హాస్టళ్ల నిర్వహణపై సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వలస వెళ్లిన కుటుంబాల విద్యార్థుల చదువులు మధ్యలో ఆగిపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేసింది. మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో వంశీ, జయమ్మ పొదుపు లక్ష్మి గ్రూపులకు రెండు సీజనల్ హాస్టళ్ల నిర్వహణను అప్పగించారు. శనివారం సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్ సీజనల్ హాస్టల్‌ను పరిశీలించారు. ఈ పరిశీలనలో హాస్టల్ నిర్వాహకులు, వాలంటీర్లు, వంట మనుషులు ఎవరూ కనిపించకపోవడంతో ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకులు హాస్టళ్లను ఎందుకు ప్రారంభించలేదని, సరైన సంజాయిషీ చెప్పకపోతే హాస్టళ్ల రద్దుకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సీజనల్ హాస్టళ్ల నిర్వహణపై సంబంధిత సిఆర్‌పి గంగన్నతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థుల స్టడీ అవర్‌ను పరిశీలించారు. అలాగే దేవనకొండలోని కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేశారు. బాలికలకు అందించే ఆహారాన్ని రుచి చూశారు. ఆహార పదార్థాలు నాణ్యతతో కూడిన వాటిని అందించాలని ప్రిన్సిపల్ హరితకు సూచించారు. ఎస్-ఎస్ఎ అలెస్కో కోఆర్డినేటర్ మారుతి, జిసిడిఒ సునీత పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఈరన్నకు గాయాలు
- టిడిపి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి - ఆదోని

ఈరన్నను పరామర్శిస్తున్న నాయకులు

టిడిపి మండల సీనియర్ నాయకులు నెట్టేకల్ ఈరన్న యాదవ్‌కు శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఈరన్న యాదవ్‌ను టిడిపి నాయకులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈరన్న బంధువుల వివరాల మేరకు... ఈరన్న యాదవ్ నెట్టేకల్ నుంచి ఆదోనికి బైక్‌పై వస్తుండగా ఆటో ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్రప్ప పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వడ్డేమాన్ గోపాల్, మురళీ, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, ఎమ్‌డి.హుస్సేన్, సాధిక్ వలీ, వీరేష్, కృష్ణ,

అధికార పార్టీ నాయకుల అక్రమ దందా...
- దొరికితే దొంగ... దొరకపోతే దొర... - ఉన్నతాధికారుల దాడుల్లో పట్టుబడిన అక్రమ మద్యం నిల్వలు

ప్రజాశక్తి-ఆలూరు

దాడుల్లో పట్టుకున్న మద్యం (ఫైల్)

ఆలూరు నియోజకవర్గంలో స్థానిక ప్రజాప్రతినిధి అండదండలతో కొంతమంది వైసిపి నాయకులు మండల కేంద్రాలు, గ్రామాల్లో జోరుగా అక్రమ మద్యం వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఆలూరు నియోజకవర్గం కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దులో ఉండడం వల్ల అక్రమ మద్యం వ్యాపారం నిర్వహించడం చాలా అనువుగా ఉంది. దీనిని సాకుగా తీసుకొని వైసిపి నాయకులు స్థానిక అధికారులతో కుమ్మక్కై మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాల్లో సంబంధిత అధికారులకు ముడుపులు ముడుతున్నాయనే విషయంపై బహిరంగంగానే చర్చ సాగుతోంది. అక్రమ మద్యం నిల్వలు ఉన్నతాధికారులు దాడులు చేస్తున్న సమయంలోనే బయట పడుతున్నాయి. తప్ప స్థానిక అధికారుల దాడుల్లో భారీ అక్రమ మద్యం నిల్వలు ఏనాడూ బయట పడలేదు. స్థానిక ప్రజాప్రతినిధికి, అధికారులకు వాటాలు ముడుతున్నాయనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

దొరికితే దొంగ... దొరకపోతే దొర

అక్రమ మద్యం వ్యాపారులు దొరికితే దొంగ... దొరకపోతే దొర లాగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, ఆలూరు మండలం హత్తిబెళగల్ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, చిప్పగిరి రామదుర్గం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, దేవనకొండలోని ముఖ్య నాయకుడు, హాలహర్వి గూళ్యం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కర్ణాటక అక్రమ మద్యం వ్యాపారం కొనసాగిస్తున్నట్లు సమాచారం.

నిల్వ ఉంచిన అక్రమ మద్యాన్ని పట్టుకున్న స్పెషల్ పార్టీ పోలీసులు

ఆలూరులో శుక్రవారం మంగళగిరి స్పెషల్ పార్టీ పోలీసుల దాడుల్లో ఆలూరు శివారులోని మిత్రవాటర్ ప్లాంట్‌లో నిల్వ ఉంచిన 4,800 కర్ణాటక టెట్రా ప్యాకెట్లు, ఓసి విస్కీ మద్యం, మిత్ర వాటర్ ప్యాకెట్‌లను తరలించే టాటా ఏస్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. చంద్రశేఖర్, వెంకటేష్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సెబ్ పోలీసులు తెలిపారు. మద్యం తరలించే వాహనాన్ని, తరలించిన వారిని వదిలేసి అమాయకులను బలి చేశారని ప్రజలు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక
- పూలపాన్పుతో ఉపాధ్యాయులకు ఘన స్వాగతం
- సిల్వర్ జూబ్లీలో 80 మంది కలయికతో ఆనందం

ప్రజాశక్తి - మంత్రాలయం

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

25 ఏళ్ల తర్వాత పూర్వపు విద్యార్థుల కలయికతో 80 మంది స్నేహం కనువిందు చేసింది. మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97వ సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఏ ప్రాంతంలో, ఏ హోదాల్లో ఉన్నా 25 ఏళ్ల తర్వాత మళ్లీ కలిసి వేడుక జరుపుకోవడం అందరికీ ఆదర్శంగా నిలిచారు. శనివారం మంచాల మేజర్ పంచాయతీ సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, భాస్కర్, రాఘప్ప, రామకృష్ణ, వరదరాజు, నరసింహ, ఈరన్న తదితరుల ఆధ్వర్యంలో పూర్వపు విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నాటి లెక్కల మాస్టర్ విశ్వేశ్వరరావు, పిఇటి మహ్మద్ ఇస్మాయిల్‌ను ఆహ్వానించారు. ఆర్‌టిసి బస్టాండ్ నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు పూలపాన్పుతో, పూలమాలలు వేసి, మేళ తాళాలు, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిని శాలువా, పూలమాలలు వేసి పుష్పాభిషేకం, పాదాభివందనాలు చేశారు. పూర్వపు విద్యార్థులు కొందరు వ్యక్తిగతంగా చేస్తున్న పనులను, కుటుంబ సభ్యుల వివరాలను పంచుకున్నారు. 25 ఏళ్ల తర్వాత కూడా తమను గుర్తు పెట్టుకుని పూర్వపు విద్యార్థులు పిలిచి సన్మానించడం ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు విశ్వేశ్వరరావు, మహ్మద్ ఇస్మాయిల్ తెలిపారు. అనంతరం దుర్గారమణ కల్యాణ మండపంలో భోజనాలు ఆరగించి వీడ్కోలు పలికారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రత్యేక ఏర్పాట్లు
- ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలి - 29 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు - ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి - ఆదోని

ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్

ఆదోని రెవెన్యూ డివిజన్‌లోని 9 మండలాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నామని ఆదోని సబ్ కలెక్టర్, ఆదోని డివిజన్ ఎన్నికల నోడల్ అధికారి అభిషేక్ కుమార్ తెలిపారు. శనివారం ఎన్నికల రిసెప్షన్ సెంటర్‌లో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అంతకుముందు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆదోని డివిజన్‌లోని 9 మండలాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పట్టభద్రుల నియోజకవర్గం, ఉపాధ్యాయ నియోజకవర్గం, స్థానిక సంస్థల నియోజకవర్గం ఎన్నికలు సజావుగా జరిగేందుకు, ఓటర్లు ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. దేశ పౌరులకు ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కుగా భావించాలని తెలిపారు. ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎవరూ నిర్లక్ష్యం చేయరాదని కోరారు. ఈనెల 13న పోలింగ్ శాంతియుతంగా జరిగేందుకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా అందరూ సహకరించాలని తెలిపారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ కోసం ఆదోని పట్టణంలోని ఆర్‌డిఒ కార్యాలయంలో ఒక పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆదోని నియోజకవర్గం, ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని మూడు మండలాలు, మంత్రాలయం నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలాలకు చెందిన ఎంపిటిసి, జడ్‌పిటిసి సభ్యులు ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలకు చెందిన కౌన్సిలర్లు, ఆదోని, ఎమ్మిగనూరు ఎమ్మెల్యేలు, కర్నూలు ఎంపీ, ఎక్స్ అఫిషియో సభ్యులుగా మొత్తం 259 మంది ప్రజా ప్రతినిధులు ఓటు హక్కును వినియోగించుకుంటారని తెలిపారు. అలాగే తొమ్మిది మండలాల్లో 17,341 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని చెప్పారు. వీరు ఓటు హక్కు వినియోగించుకోవడానికి 9 మండలాల్లో 19 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇందులో ఆదోనిలో ఆరు, గోనెగండ్లలో రెండు, ఎమ్మిగనూరులో ఐదు, హొళగుంద, పెద్దకడబూరు, కోసిగి, కౌతాళం, మంత్రాలయం, నందవరంలో ఒక్కో పోలింగ్ బూత్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 1,261 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, వీరు ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం 9 మండలాల్లో 9 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదోని రెవెన్యూ డివిజన్‌ను ఆరు జోన్లుగా విభజించామన్నారు ఆదోని, కౌతాళం-కోసిగి, ఎమ్మిగనూరు-గోనెగండ్ల, నందవరం, పెద్దకడబూరు-మంత్రాలయం, హొళగుంద జోన్లుగా గుర్తించి జోన్‌కు ఒక రూట్‌గా 9 మండలాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లకు పోలింగ్ బూత్‌ల వద్ద బిఎల్ఒలు స్లిప్పులు ఇస్తారని చెప్పారు. పరిపాలన అధికారి గోవింద్ సింగ్, తహశీల్దార్ వెంకట లక్ష్మీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎండియు వాహనంపై ఉన్న జగన్ ఫొటో

ఎన్నికల కోడ్ ఉల్లంఘన
- పట్టించుకోని అధికారులు
- రేషన్ పంపిణీ వాహనాలపై ముఖ్యమంత్రి జగన్ ఫొటో

ప్రజాశక్తి - హాలహర్వి

మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను అధికారులు అమలు చేయడం లేదు. ప్రభుత్వ కార్యాలయం, బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధుల ఫొటోలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, హోర్డింగ్‌లు ఉండకూడదు. అధికార పార్టీతో పాటు ఇతర రాజకీయ నాయకులు పార్టీ కూడా వర్తిస్తుంది. రాజకీయ నాయకుల ఫొటోలకు ముసుగు వేయాలి. మండలంలోని రేషన్ పంపిణీ చేస్తున్న ఎండియు వాహనాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫొటోలను తొలగించలేదు. మేదేహాల్, చింతకుంట, హాలహర్వి గ్రామంలో రేషన్ పంపిణీకి వచ్చిన ఎండియు వాహనంపై ముఖ్యమంత్రి జగన్ ఫొటోలు యథావిధిగా కనిపించాయి. కనీసం ఫొటో కనిపించకుండా కాగితాలు కూడా అతికించలేదు. ఎన్నికల అధికారులు పక్షపాత వైఖరి అవలంభిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. సచివాలయాల్లోనూ ఇదే పరిస్థితి. ఎన్నికల కోడ్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ప్రతిపక్ష నాయకులు విమర్శిస్తున్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, ADONI
I.A.1572 IN O.S.No.212/2018

Between:
1.D.Dasthagiri Vali, S/o.D.Pedda Husen Sab, Muslim, aged about 35 years, Agriculturist, R/o.Joharapuram (v), Aspari (M). ...Petitioner

AND

1.Matam Anasuya, W/o.Matam Loknath, Hindu, aged about 50 years, R/o.Kudur (V) & (M), Anantapur (Dt). **(D1)**
2. D.Sabira Begum W/o.D.Mastan,,Muslim, aged about 48 years, R/o.Joharapuram (V) & Aspari (M), Kurnool (Dt). **(D2)** ...Respondents

SUMMONS TO DEFENDANTS No. 2

The above Plaintiff has filed a suit for permanent injunction against the Defendants. No. 1to 2. The said suit is posted to 20-03-2023 for your appearance. You will have to appear before the above said court at 10.30 am or through a pleader and answer the same. If you are failed in appearance the matter may be decided Ex-parte.

By order of the court
M.Yaseen Basha
P.Dawood Basha
Advocate for plaintiff

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి
O.S. NO. 19/2022

E. హరిశ్చంద్ర రెడ్డి .... వాది
-Vs-
M. శశికాంత్ రెడ్డి ... ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

M. శశికాంత్ రెడ్డి తండ్రి M. వెంకట రెడ్డి, వ్యాపారం, ప్లాట్ నెం.501, సుచంద్ర అపార్ట్మెంట్ బాలాజి నగర్, కర్నూలు.

పై నంబరు దావా లో వాది 24-12-2021 వ తేదీన వ్రాసిఇచ్చిన అగ్రిమెంట్ ప్రకారం వాది ఖర్చులతో రిజిష్టరు చేసి ఇవ్వమని అట్లు రిజిస్టరు చేసి ఇవ్వని యెడల కోర్టువారు ప్రతివాది తరుపున వాదికి రిజిస్టరు చేసి ఇవ్వమని 2. ప్రతివాది రిజిస్టరు చేసి ఇచ్చుటకు నిరాకరించినా దావా మొత్తము మరియు అందుపైన 18% ప్రకారం వడ్డీతో వాపసు ఇప్పించుటకు మరియు దావా ఖర్చులు కొరకు దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 24-02-2023 ఎ వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలము ఎముగా తెలియజేడమైనది.

Schedule-A
Land in Kurnool Division, Kurnool Sub Division, Kurnool Municipal Corporation Area, 45th Ward, in Ramalingeswara Nagar, No: 45/203-K3, Near Kallur Village Under Survey No: 386/3A
Bounded By:-
East: Plot No. 1.
West: Land Under the same Sy.No measurement of (05 X 9) sold to you today.
North: Land of others.
South: 30 feet wide road.
Dimensions for this directional space: -
East to West: 40 feet or 12.192 meters,
North to South: 18 feet or 5.4864 meters
The total area of this space is: 720 sq.ft or 80 sq.yds.

Schedule-B
Land in Kurnool Division, Kurnool Sub Division, Kurnool Municipal Corporation Area, 45th Ward, in Ramalingeswara Nagar, No: 45/203-K3, Near Kallur Village Under Survey No: 386/3A
Bounded By:- East: Land under the same Sy.No for measurement of (40 X 18) that I sold to you today.
West: Road.
North: Land of others.
South: 30 feet wide road.
Dimensions for this directional space: -
East to West: 2.5 feet or 0.762 meters,
North to South: 18 feet or 5.4864 meters
The total area of this space is: 45 sq.ft. or 5 sq.yds.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది: 24-03-2023

D. భాస్కర రెడ్డి,
G. నరేష్ గౌడ్,
D. సత్యనారాయణ రెడ్డి,
వాది పరం న్యాయవాదులు,

ఘనంగా శ్రీసుయతీంద్ర తీర్థుల పూర్వారాధన ప్రారంభం
- దీప ప్రజ్వలనతో ప్రారంభించిన పీఠాధిపతులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో పూర్వపు పీఠాధిపతులు శ్రీసుయతీంద్ర తీర్థుల పూర్వారాధనను ప్రస్తుత పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు దీప ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. శనివారం స్థానిక శ్రీమఠంలో శ్రీసుయతీంద్ర తీర్థుల పూర్వారాధన సందర్భంగా ఆయన బృందావనాన్ని నిర్మాల్యం చేసి తులసి అర్చన, పంచామృతాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం బృందావనాన్ని వెండి కవచాలతో, పుష్ప హారాలతో అలంకరించారు. పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థులు శ్రీసుయతీంద్ర తీర్థుల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు మాట్లాడుతూ... తనకు పట్టాభిషేకం చేసిన తమ గురువు శ్రీసుయతీంద్ర తీర్థులు శ్రీమఠం అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. హరికథామృతసార సమితి ఆధ్వర్యంలో పండితుల ద్వారా హరికథామృతసార పారాయణం చేశారు.

కడుపునొప్పి తాళలేక వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి - హాలహర్వి

కడుపునొప్పి భరించలేక ఓ వివాహిత ప్రాణాలు తీసుకున్న ఘటన హాలహర్విలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ విజయ్ కుమార్ వివరాల మేరకు... హాలహర్వి గ్రామానికి చెందిన ఎస్‌కె.శ్రావణి కొద్దిరోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నారు. ఈనెల 10న ఇంట్లో ఉన్న గడ్డిమందు తాగారు. అపస్మారక స్థితికి చేరడంతో కుటుంబ సభ్యులు వెంటనే కర్ణాటకలోని బళ్లారి ఒపిడికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారు. ఈమెకు భర్త రాజశేఖర్ రెడ్డి, ఇద్దరు పిల్లలున్నారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉద్యమ అభ్యర్థులను గెలిపించుకుందాం
- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు - ప్రజాసంఘాల నాయకుల ప్రచారం

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్లలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పెద్దకడబూరులో

ఉద్యమ అభ్యర్థులను గెలిపించుకుందామని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్‌బాబు కోరారు. శనివారం గోనెగండ్లలో ప్రజాసంఘాలు, కెవిపిఎస్, యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గంజిహళ్లి రోడ్డు నుంచి వైఎస్ఆర్ సర్కిల్, చాంద్ టాకీస్, గణపతి కట్ట, సంతమార్కెట్, స్టేట్ బ్యాంకు మీదుగా కొత్త బస్టాండ్ వరకు ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను, వారు లేని చోట వారి కుటుంబ సభ్యులను ఓట్లు అభ్యర్థిస్తూ కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి వేదికగా, సలహాలు, సూచనలు చేయాల్సిన మేధావుల సభ శాసన మండలిలో కూడా రాజకీయ పార్టీలు స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాలను జొప్పించి కలుషితం చేస్తున్నాయని విమర్శించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కర్షకులు, యువజన, విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం మండలిలో గళమెత్తే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాలు బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎస్.నరసింహులు, వీరన్న, యుటిఎఫ్ మండల నాయకులు రామన్, జిక్రియ, జి.నరసింహుడు, ఎపిడబ్ల్యుజెఎఫ్ ఖాజా, కెవిపిఎస్ నాయకులు కరుణాకర్, జనసేన నాయకులు గానుగ బాషా, మాలిక్, ఖాసీం వలీ, ఎస్ఎఫ్ఐ నాయకులు ఖాజా, చిరంజీవి, నవీన్, మురళీ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, వృత్తిదారుల సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ సి.గోవిందు, సిఐటియు మండల కన్వీనర్ బి.రాముడు, కెవిపిఎస్ నాయకులు తిమ్మన్నలు ప్రచారం నిర్వహించారు. **పెద్దకడబూరు** మండలంలోని మేకడోనా, చిన్నతుంబళం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు ఈ.తిక్కన్న, మండల కార్యదర్శి హనుమంతు, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈ.నాగిరెడ్డి, బి.దాసు మాట్లాడారు. ప్రతేడాది డీఎస్సీ విడుదల చేస్తామని చెప్పి నేడు మాట తప్పి నిరుద్యోగులను మోసం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని విమర్శించారు. ఖాళీగా ఉన్న 2.35 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాడు శాసనమండలినే రద్దు చేయాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేడు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. **మంత్రాలయం**లో ప్రచారం నిర్వహించారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ... పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు ఈ.తిక్కన్న, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్.జయరాజు, మండల అధ్యక్షులు వీరేష్ పాల్గొన్నారు. **నందవరం** గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రాజు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు యల్లప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, మండల నాయకులు స్వామి దాసు, ఎల్లేష్ పాల్గొన్నారు. అలాగే టిడిపి మద్దతుదారులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండో ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుకు వేయాలని టిడిపి మండల క్లస్టర్ ఇన్‌ఛార్జీ, మాచాపురం మాజీ సర్పంచి ఖాసీం వలీ కోరారు. నందవరంలో ఆయన టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, మాజీ ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి అభిమానులై పట్టభద్రులు రెండో ప్రాధాన్యత ఓటును పోతుల నాగరాజుకు, ఉపాధ్యాయులు కత్తి నరసింహారెడ్డికి వేయించాలని కోరారు. డబ్బా ఈరన్న పాల్గొన్నారు. **ఆదోని** పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సిఐటియు నాయకులు లక్ష్మణ్, తిప్పన ఆధ్వర్యంలో ఓటరు లిస్టును పరిశీలించారు. నాయకులు రామానాయుడు, వెంకటేష్, శ్రీనివాసులు, నాగరాజు, శ్రీకాంత్ ఉన్నారు.

ఆదోనిలో ఓటర్ లిస్టును పరిశీలిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

నందవరంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

డ్రైవ్‌లో ఎంపికైన అభ్యర్థులు

క్యాంపస్ డ్రైవ్‌లో పదిమందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - ఆదోని

భీమా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో పదిమంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని కళాశాల సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ జిఎస్.సురేంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బిటెక్ చదువుతున్న తమ విద్యార్థులు సంజయ్, రేఖ, సాయి కృష్ణ, యమునా, ప్రజ్ఞ విశ్వనాథ్, వన్నూరు స్వామి, మంజునాథ్ బెంగళూరుకు చెందిన ట్యాప్ అకాడమీ సంస్థలో ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. చదువులతోపాటు ఉద్యోగావకాశాలు కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగాలు పొందిన వారిని అభినందించారు.

ముగిసిన ప్రచార పర్వం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు ఈ నెల 13న పోలింగ్ జరగనుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటికి సంబంధించిన ప్రచార పర్వం శనివారం సాయంత్రానికి ముగిసింది. పిడిఎఫ్, ప్రజాసంఘాలు బలపరిచిన అభ్యర్థులు ప్రచారంలో ముందంజలో దూసుకు వెళ్ళారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి ప్రచారంలో ముందుకు సాగారు. పోతుల నాగరాజు జిల్లాలోని పలు ప్రాంతాల్లో, పాఠశాలలు, కళాశాలల్లో పర్యటించి సిబ్బందిని ఓట్లు అభ్యర్థించారు. న్యాయవాదులను కూడా కలిసి ఓట్లు అడిగారు. దీంతోపాటు జిల్లా వ్యాప్తంగా ఆయన తరపున ప్రజాసంఘాల నాయకులు ఇంటింటా ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. కత్తి నరసింహారెడ్డి తరపున పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు.

గ్యాస్ ధర పెంపుపై నిరసనగ్రహం :

వంట గ్యాస్ ధర అంతకంతకూ మండుతూ పోతోంది. కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం పేరుతో గ్యాస్ సిలిండర్ ధర పెంచుతూ పోతుండటంతో సామాన్యులపై భారం పడుతూనే ఉంది. గ్యాస్ ధర మరో సారి రూ.50 పెంచడంతో మొన్నటి దాకా రూ.1108 ఉన్న గృహ వినియోగానికి వాడే 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర ఏకంగా రూ.1158కి చేరింది. సామాన్యులపై గ్యాస్ భారం పెరిగింది. గ్యాస్ ధర పెంపుపై జిల్లా వ్యాప్తంగా నిరసనగ్రహం వ్యక్తం అయింది. సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపడాన్ని ఎండగట్టారు. పలు ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్లతో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

ఎన్నికలకు ఏర్పాట్లు :

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలతో పాటు ఉమ్మడి కర్నూలు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నంద్యాల జిల్లా వ్యాప్తంగా 91 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఈ నెల 16న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

భానుడి ప్రతాపం :

మార్చి మొదటి వారంలోనే భానుడు భగభగమంటున్నాడు. జిల్లాలో వేసవి తీవ్రత ఆరంభమైంది. గత వారం రోజుల నుంచి ఎండ తీవ్రరూపం దాల్చింది. పగటి పూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది 3 డిగ్రీల మేర పెరిగింది. మార్చి తొలి వారంలోనే ఇంత తీవ్రంగా ఎండలు కాస్తుంటే రాబోయే రోజుల్లో ముఖ్యంగా ఉగాది నుంచి మే నెలాఖరు వరకు ఎండలు ఎంత భయంకరంగా ఉంటాయోనని జిల్లా వాసులు భయపడుతున్నారు.

13న పోలింగ్‌కు సర్వం సిద్ధం

- జిల్లాలో 91 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- ఓటర్లు పట్టభద్రులు 54,929 మంది, ఉపాధ్యాయులు 4,426 మంది
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లాలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ తెలిపారు. ఈ నెల 13న పోలింగ్ ప్రక్రియకు సర్వం సిద్ధం చేశామన్నారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల నిర్వహణపై ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డితో కలిసి కలెక్టర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలన్నారు. ఓటర్ ఐడి కార్డులు వంద శాతం పంపిణీ చేశామని తెలిపారు. ఓటర్ ఓటు వేసేందుకు ఎన్నికల కమిషన్ సూచించిన 11 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి తప్పనిసరిగా ఓటర్ స్లిప్పుతో పాటు వెంట తెచ్చుకోవాలన్నారు. పోలింగ్ ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు సాగుతుందన్నారు. జిల్లాలో పట్టభద్రుల ఓటర్లు 54,929 మంది ఉన్నారని, అందులో పురుషులు 38,695 మంది, స్త్రీలు 16,230 మంది, ఇతరులు 4 ఉన్నారని చెప్పారు. ఉపాధ్యాయ ఓటర్లు 4,426 మంది కాగా పురుషులు 2,806 మంది, స్త్రీలు 1,619 మంది, ఇతరులు 1 ఉన్నారని తెలిపారు. మొత్తం పోలింగ్ కేంద్రాలు 91 కాగా పట్టభద్రులు 61, ఉపాధ్యాయులు 30 పోలింగ్ కేంద్రాలు, స్థానిక సంస్థల సంబంధించి 3 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. వీటిలో 9 సున్నితమైన పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు తెలిపారు. 39 లొకేషన్లలో 500 పోలింగ్ సిబ్బందిని కేటాయించామన్నారు. పోలింగ్ ఆఫీసర్స్ 118 మంది, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్స్ 118 మంది, ఇతర పోలింగ్ ఆఫీసర్స్ 237 మంది, మైక్రో అబ్జర్వర్స్‌గా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 118 మందిని నియమించామన్నారు. 15 రూట్స్, 34 బస్సుల ఏర్పాటు, 15 మంది సెక్టారల్ ఆఫీసర్స్, 7 బృందాలుగా ఫ్లైయింగ్ స్క్వాడ్స్, మోడల్ కండక్ట్ కోడ్ అమలుకు 29 బృందాలను నియమించినట్లు చెప్పారు. జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట భద్రత, బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ బూత్‌ల వద్దకు ఓటర్లు మొబైల్ ఫోన్స్, ఐ పాడ్, టాబ్స్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లేందుకు అనుమతి లేదన్నారు. పోలింగ్ నిర్వహించే అధికారులతో సహా ఎవరూ కేంద్రాలలోకి నీరు, ఇతర ద్రవ పదార్థాలను తీసుకువెళ్లరాదని చెప్పారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పోలింగ్ శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కోరారు. ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా ఎలక్షన్ కమిషన్ వారికి, స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ బి.పుల్లయ్య, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

14న నులిపురుగు నివారణ దినోత్సవం

- విజయవంతం చేయాలి : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టర్

ఈనెల 14న జరుగు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ సంబంధిత వైద్య సిబ్బందిని ఆదేశించారు. శనివారం నంద్యాలలోని ఎంఎస్.నగర్, గాంధీ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్లను ఆయన తనిఖీ చేశారు. ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థలకు ఆల్ బెండజోల్ -400 మి.గ్రా నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ వివరాలు, కార్యక్రమం పర్యవేక్షణ ఏర్పాట్ల గురించి వైద్యాధికారులను విచారించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో సమన్వయ శాఖల మండల అధికారులు, విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, ప్రిన్సిపల్స్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, కార్యక్రమం పర్యవేక్షణ సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాలని వైద్యాధికారులకు సూచించారు. నంద్యాల జిల్లాలో మొత్తం 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలు 4 లక్షల మంది ఉన్నారని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆల్ బెండజోల్ మాత్రలు అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థలకు పంపిణీ చేశామన్నారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జిల్లా ఇంచార్జి అధికారి డాక్టర్ కాంతారావు నాయక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం అమలులో ఎలాంటి పొరబాట్లు జరగకుండా వైద్యులు, సిబ్బంది అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు వహించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం పర్యవేక్షణ అధికారులు డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్‌లో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ

వైసిపికి ఓటు అడిగే హక్కు లేదు

- ప్రశ్నించే వారిని గెలిపించండి - ప్రజా సంఘాల నాయకులు
- ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతుగా విస్తృత ప్రచారం

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం

ప్రజాశక్తి - వెలుగోడు

ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేసిన వైసిపి ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారిని ఓటు అడిగే హక్కు ప్రభుత్వానికి లేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. యేసు రత్నం, జిల్లా సహాయ కార్యదర్శి టి శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కే రామదాసు, ఆవాజ్ జిల్లా సహాయ కార్యదర్శి మహమ్మద్ రఫీ, నాయకులు జి బాష అన్నారు. ప్రభుత్వ నియంతృత్వ విధానాలను ప్రశ్నించే పిడిఎఫ్ అభ్యర్థులైన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిలకి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి, వేయించి గెలిపించాలని కోరారు. శనివారం వెలుగోడులోని పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ నిర్వహించిన ప్రజా సంఘాల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో శాసనమండలిలో ప్రజా, కార్మిక, ఉద్యోగుల సమస్యలపై ప్రశ్నించే వారిని గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో గెలవడానికి ఉద్యోగులకు, కార్మికులకు ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన వైసిపి ఆ తర్వాత వారిని శత్రువులుగా చూస్తూ, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతూ నిర్బంధాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన వారానికే సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా రద్దు గురించి మాటలే లేవన్నారు. సంవత్సరానికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్న ముఖ్యమంత్రి, మూడు సంవత్సరాలుగా జాబ్ క్యాలెండర్ ప్రకటించకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సిఐటియు వెలుగోడు మండల అధ్యక్షులు వి నాగమోహన్, ఆవాజ్ నాయకులు జి బాష తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిసి సంఘం జిల్లా నాయకులు పాండురంగ యాదవ్, సిఐటియు డివిజన్ కార్యదర్శి జెవి సుబ్బయ్యలు కోరారు. శనివారం బనగానపల్లె మండలంలోని పలుకూరు, చెరువు పల్లె గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోతుల నాగరాజును గెలిపించాలని సిఐటియు, బిసి సంఘం, యాదవ సంఘం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ బనగానపల్లె నియోజకవర్గ కన్వీనర్ మద్దయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి శంకర్ యాదవ్, నాయకులు కుమారస్వామి యాదవ్, రామ పుల్లయ్య యాదవ్, శ్రీనివాసులు యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్, జానకిరామ్ యాదవ్, రామ వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. **పాణ్యం :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు, బిసి, ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ, ప్రజాసంఘాల నాయకులు కోరారు. మండలంలోని పాణ్యం, కొండ జూటూరు, గోరుకల్లు, భూపనపాడు, మద్దూరు, కందికాయపల్లె, ఆలమూరు, గోనవరం గ్రామాలలో (మిగతా 6వ పేజీలో...)

పోలింగ్ కేంద్రాని పరిశీలిస్తున్న పోలీస్ అధికారులు

కేంద్రాలను పోలీస్ అధికారులు తనిఖీ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఈ నెల 13న జరగనున్న శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఆళ్లగడ్డ నియోజవర్గంలోని దొర్నిపాడు మండలంలో పోలింగ్ కేంద్రాలను అధికారులు శనివారం తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను అధికారులతో కలిసి ఆళ్లగడ్డ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. మండలంలో మొత్తం 380 మంది గ్రాడ్యుయేట్‌లు,13 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని చెప్పారు. శాసనమండలి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై తిరుపాల్ పాల్గొన్నారు.

చౌడేశ్వరి దేవస్థానానికి విరాళం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానం అభివృద్ధికి తోగటవీర క్షత్రియ జ్యోతి ఉత్సవ కమిటీ, అయోధ్యనగర్, ప్రొద్దుటూరు వారు 1,01,116 రూపాయలు విరాళంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి రామానుజన్‌కు శనివారం నగదును అందజేశారు.


చౌడేశ్వరి దేవస్థానానికి విరాళం ఇస్తున్న భక్తులు

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండి

- డిసిసి అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి గడపకు వెళ్లి, ప్రజలను చైతన్యవంతుల్ని చేసి పార్టీని బలోపేతం చేయాలని నంద్యాల పార్లమెంట్ డిసిసి అధ్యక్షులు, ఏఐసిసి సభ్యులు లక్ష్మీ నరసింహ యాదవ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆళ్లగడ్డ కమిటీ సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో గత మూడున్నరేళ్లకు పైగా చీకటి పాలన సాగుతోందని, చరిత్రలో ఇంతటి నియంతృత్వ, ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని ఎవరూ చూసి ఉండరన్నారు. బడుగు బలహీన వర్గాలు బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసే నీచమైన పాలన సాగుతోందన్నారు. మంత్రులు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారని ఎద్దేవా చేశారు. అధికారం మొత్తం ఒకరిద్దరి చేతుల్లోనే కేంద్రీకృతమైందన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా పార్లమెంట్ ఆమోదించిన రాష్ట్ర స్వీకరణ చట్టం 2014లోని అంశాలను, పదేళ్ల ప్రత్యేక హోదాను కేంద్రం నుంచి సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫల మయిందన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి కేవలం బటన్ నొక్కే సిఎంగా మిగిలి పోయారన్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు పెరిగాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్‌పై జగన్ మాట ఇచ్చి విస్మరించారన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించితే తప్ప ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోలుకోలేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా నెరవేరలేదన్నారు. ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో ప్రజా వ్యతిరేఖ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళడానికి నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ నిర్ణయించిందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన 'హత్ సే హత్ భారత్ జోడో అభియాన్ యాత్ర' స్ఫూర్తితో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మార్గదర్శకత్వంలో జనవరి 26 నుంచి మార్చి 26 వరకు అన్ని పార్లమెంట్ నియోజకవర్గాలు, అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాలు, ప్రతి ఇల్లు కార్యకర్తలు తిరిగి ప్రజలను చైతన్య పరచడమే ధ్యేయంగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు బరగొడ్ల హుస్సేన్ బాషా, మైనార్టీ స్టేట్ సెక్రటరీ శంసుల్ హక్, జిల్లా ఉపాధ్యక్షులు, పిసీసీ మెంబర్ గంధం మల్లేశ్వర్ రెడ్డి, ఆళ్లగడ్డ కంటెస్ట్ అభ్యర్థి, పిసిసి మెంబర్ చాకలి పుల్లయ్య, పసుపులేటి లక్ష్మి నరసింహుడు, పాపాజి, వెంకట సుబ్బయ్య, నాగయ్య, దస్తగిరి, దాదా, రమణ, రాజేష్, అశోక్, హరుణ్, షాదిక్, మగ్బూల్, హుస్సేన్ పీరా తదితర నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న లక్ష్మీ నరసింహ యాదవ్

వైభవంగా స్వాతి వేడుకలు

- భక్తులతో కిటకిటలాడిన అహోబిల క్షేత్రం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నల్లమల అరణ్యంలో వెలిసిన అహోబిలం లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వాతి వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు కాలినడకన తరలివచ్చి నవ నారసింహులను దర్శించుకున్నారు. దిగువ అహోబిలంలో వెలసిన ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవార్లను, ఉత్సవ మూర్తులైన ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు అర్చకులు వేకువజామునే ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిగువలో ఆలయ ప్రాంగణంలో ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించి అనంతరం సుదర్శన హెూమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వాతి సుదర్శన హెూమం నిర్వహించారు. పూర్ణాహుతి ముగియగానే హోమం నుండి వెలువడిన కాటుకను, సుదర్శన కంకణాలను భక్తులకు అందజేశారు. భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఎగువ అహెూబిలంలో స్వామి వారిని క్యూలైన్లలో వేచి ఉండి దర్శించుకున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి : ఎస్ఐ

ప్రజాశక్తి - అవుకు

మాట్లాడుతున్న ఎస్ఐ

ఈనెల 13న జరిగే ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఎస్సై జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవుకు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణంలో వినియోగించుకునేందుకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశామని తెలిపారు. ఓటర్లు తమ ఓటును వినియోగించుకునే సమయంలో పోలింగ్ కేంద్రాల వద్దకు ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు తీసుకురాకూడదని, అనుమతి లేదని తెలిపారు. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.

హజ్ యాత్రకు 20లోపు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - నంద్యాల

ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లే వారు ఈ నెల 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు, ఎమ్మెల్సీ ఎస్.ఇషాక్ బాష, జిల్లా హజ్ సేవా సమితి అధ్యక్షులు డా యస్.ఇంతియాజ్ అహ్మద్‌లు శనివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. నంద్యాల జిల్లా నుండి హజ్ యాత్రకు వెళ్లాలనుకునే ముస్లిం ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం హజ్ యాత్రకు మన దేశం నుండి వెళ్ళేవారి కోటాను లక్ష నుండి లక్షా 70 వేలకు పెంచారని, దానికి అనుగుణంగా రాష్ట్ర వాటా కూడా పెరుగుతుందని తెలిపారు. 70 సంవత్సరాల వయసు పైబడిన వారు లాటరీ లేకుండా నేరుగా ఒక సహాయకునితో పాటు హజ్ యాత్రకు వెళ్ళవచ్చుని, కోవిడ్ వాక్సినేషన్ ధ్రువపత్రాలు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. వాక్సినేషన్ ధ్రువీకరణ విషయంలో ఏవైనా సమస్యలుంటే నేషనల్ డిగ్రీ కళాశాలలో ఉన్న ఉచిత హజ్ సేవా కేంద్రంను సంప్రదించాలని తెలిపారు. 45 సంవత్సరాలు వయసు పైబడిన ఒంటరి మహిళలు (భర్త లేని వారు, విడాకులు పొందిన వారు) నలుగురు మహిళలు కలిసి ఒక కవర్‌లో లాటరీ లేకుండా హజ్ యాత్రకు వెళ్ళవచ్చుని, 12 సంవత్సరాల కంటే తక్కువ వయసు కలవారికి ఈ యాత్రకు అనుమతి లేదని తెలిపారు. ఆసక్తి కలిగి ఇంకా దరఖాస్తు చేయని వారు నేషనల్ డిగ్రీ కళాశాలలో ఉన్న ఉచితసేవా కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు నాణ్యమైన బోధన : ప్రిన్సిపల్

ప్రజాశక్తి - రుద్రవరం

విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నామని రుద్రవరం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వర రావు పేర్కొన్నారు. శనివారం ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కొన్ని తీర్మానాలు చేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు చూసుకోవాలని కోరారు. విద్యార్థుల ప్రగతిని విద్యార్థుల తల్లితండ్రులకు చదివి వినిపించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ వినని విద్యార్థుల గురించి వారి తల్లిదండ్రుల దృష్టికి తేవాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు సెల్ ఫోన్ ఇవ్వరాదని తల్లిదండ్రులను కోరారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించినందుకు పాఠశాలలో విద్యార్థుల కష్టపడి కాకుండా ఇష్టపడి చదివాలన్నారు. ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థి తల్లిదండ్రులు అందరూ బాగా చదువు చెబుతున్నారని అభినందించారు. అనంతరం పిల్లలందరికీ ప్రోగ్రెస్ రిపోర్ట్‌లను అందజేశారు. ఉపాధ్యాయ బృందం, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ నాగేశ్వరరావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఒ సుభాన్

పదిలో మంచి మార్కులు సాధించాలి: ఎంఇఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఎంఇఒ సుభాన్ విద్యార్థులకు సూచించారు. శనివారం మండలంలోని ప్రాతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఇంకా 25 రోజులు సమయం ఉందని కష్టపడి మంచి మార్కులు సాధించి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. 25 రోజుల వ్యవధిలో ఇంటి వద్ద కూడా తమ పిల్లలు చదువుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం గ్రామంలోని ఎంపిపి పాఠశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు సంబంధించి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఇన్‌చార్జ్ సిఐ జీవన్ గంగనాథ్ బాబు, తహసీల్దారు విజయ్ కుమార్‌లు శనివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్, నీటి సౌకర్యాలను పరిశీలించారు. రెండు పోలింగ్ కేంద్రాలు పట్టభద్రుల కోసం, ఒక పోలింగ్ కేంద్రం ఉపాధ్యాయుల కోసం ఏర్పాటు చేశామని వారు వివరించారు. ఎన్నికల నిబంధనలను పాటించాల న్నారు. పోలింగ్ రోజు ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ వివరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ రమణయ్య, ప్రధానోపాధ్యాయులు కోటయ్య, పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలిస్తున్న రెవెన్యూ,పోలీస్ అధికారులు

విఆర్‌ఏల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - చాగలమర్రి

రాష్ట్రంలోని విఆర్‌ఏలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని విఆర్‌ఏల సంఘం నూతన రాష్ట్ర అధ్యక్షుడు ధైర్యం తెలిపారు. చాగలమర్రికి విచ్చేసిన నూతన రాష్ట్ర అధ్యక్షుడుని మండల విఆర్‌ఏల సంఘం శనివారం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఆర్‌ఏలకు ఇంటర్ విద్య అర్హతతో విఆర్‌ఓలుగా పదోన్నతి కల్పించాలన్నారు. ఫేస్ యాప్ నుంచి విఆర్‌ఏ లను మినహాయించాలన్నారు. విఆర్‌ఏలకు టిఏ, డిఏలతో కూడిన వేతనం చెల్లించాలని, వృద్ధాప్యంలో ఉన్న విఆర్‌ఏల వారసులను నామీనీలుగా గుర్తించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు విఆర్ ఏలను అర్హులుగా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో మండల విఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు అబ్దుల్ గఫార్, సంఘ నాయకులు ఆనంద్, దస్తగిరి, నరసింహ, మహబూబ్ బాషలు పాల్గొన్నారు.



3.నూతన రాష్ట్ర అధ్యక్షుడుని సన్మానిస్తున్న దృశ్యం

క్రమశిక్షణతో ఉన్నత స్థానాలకు ఎదగాలి

ప్రజాశక్తి-డోన్

క్రమశిక్షణతో విద్యార్థులు చక్కగా చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉన్నత స్థానాలకు రాణించాలని ఇన్నర్ విల్ క్లబ్ అధ్యక్షురాలు ఆర్టీసీ ఆర్ఏ శాంతి పేర్కొన్నారు. శనివారం డోన్ పట్టణంలోని ఎస్సీ హాస్టల్ నందు ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రొజెక్టర్ ద్వారా ఏర్పాటు చేసిన విద్యార్థినిలకు పరీక్షలకు నందు భయపడకుండా ఎలా ప్రిపేర్ కావాలి అనే అంశంపై ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు సాయినాథ్ అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఇన్నర్ విల్ క్లబ్ అధ్యక్షురాలు ఆర్టీసీ ఆర్ఏ శాంతి మాట్లా డుతూ భవిష్యత్తులో జరిగే పరీక్షలకు విద్యార్థులు భయపడకుండా హాజరు కావాలని కోరారు. ఇప్పుడు కష్టపడి చదివితే భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానాలకు ఎదుగుతారని ఆకాంక్షించారు. ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

ఇన్నర్ విల్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు

పేదరిక నిర్మూలనకు కృషి చేయాలి

- రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ

ప్రజాశక్తి - చాగలమర్రి

పేదరిక నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ కోరారు. శనివారం చాగలమర్రి పట్టణంలోని ఆర్‌సిఎం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ సమావేశంలో పేద ప్రజల కోసం చేసిన కేటాయింపును స్పష్టంగా తెలియజేయాలన్నారు. మద్యపానాన్ని నిషేధించి,పేదలకు 400 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం కుటుంబంలోని భార్య,భర్తలిద్దరికి కల్పించాలన్నారు. యంత్రాల వినియోగంతో చాలా మంది జీవనోపాధి కోల్పోతున్నారన్నారు. వ్యవసాయ కూలీల కష్టాలను తీర్చడానికి రైతు కూలీతో పాటు ప్రభుత్వం సగ భాగం కూలీ ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేసారు. మహిళలపై దాడులు,వేధింపులు అధికమయ్యాయని ప్రతి నియోజకవర్గంలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 18న అంతర్జాతీయ మహిళా దినోత్సవ 5వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.తమ డిమాండ్ల సాధనకై ఏపీ ఎంఆర్‌పిఎస్ ఉద్యమం చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు చిన్న ఓబులేసు, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాములేటి, లక్ష్మయ్య, వరలక్ష్మి, రామలక్ష్మి, ఓబులమ్మ, సుబ్బలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపిఎంఆర్‌పిఎస్

అహోబిలంలో ముగిసిన తెప్పోత్సవాలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ వైష్ణవక్షేత్రమైన అహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో తెప్పోత్సవ కార్యక్రమం ముగిసింది. శనివారం రాత్రి చివరి రోజైన మూడవరోజు ప్రహ్లాద వరదుడు, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను అంగరంగ వైభవంగా విహరింప చేశారు . అహెూబిల ఆలయ సమీపంలో ఉన్న కోనేరులో మూడవ రోజు 9 పర్యాయాల పాటు స్వామి, అమ్మవార్లు కొలువుదీరిన తెప్పను విహరింపజేశారు. ఉత్సవ మూర్తులు శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా కోనేరు వద్దకు తీసుకొని వచ్చి తెప్పలో అలంకరించి తెప్పోత్సవం నిర్వహించారు. ఈ తెప్పోత్సవ కార్యక్రమం తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - బేతంచెర్ల

గుండెపోటుతో ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందిన ఘటన బేతంచెర్ల పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు.. బేతంచేర్ల పట్టణంలోని దుర్గా పేట కొత్త బిల్డింగులు కాలనీకి చెందిన కాకి వెంకట లక్ష్మమ్మ కుమారుడు కాకి శివ (29) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేసేవాడు. శనివారం డ్యూటీకి పోయి ఇంటికి వచ్చాడు. సాయంత్రం దాదాపు నాలుగు గంటల సమయంలో అకస్మాత్తుగా చాతిలో నొప్పి రావడంతో భార్య లక్ష్మీదేవికి తెలిపాడు. ఆస్పత్రికి తరలించే లోపే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల రోదనలు చూపరులను కలిచివేశాయి. మృతుడికి భార్య లక్ష్మీదేవి, నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న సమయంలో అర్ధాంతరంగా కుటుంబ పెద్ద మరణించడంతో భార్యా, పిల్లలు రోడ్డున పడ్డారు. ప్రభుత్వం స్పందించి కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

కాకి శివ (ఫైల్)

రోదిస్తున్న కుటుంబ సభ్యులు

కడుపునొప్పి తాలలేక వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - బేతంచెర్ల

కడుపునొప్పి తాలలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల మేరకు.. పట్టణంలోని శేషారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి నందు నైట్ వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న సూర్య పోగుల గిడ్డయ్య (28) గత కొన్ని రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. శనివారం ఉదయం 9.30 గంటల సమయంలో ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య చాందిని, కుమారుడు భరత్, కుమార్తెలు జెన్సిక, జెస్సికా ఉన్నారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు పోలీసులు మృతదేహాన్ని బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సూర్య పోగుల గిడ్డయ్య (ఫైల్)

వైసిపికి ఓటు అడిగే హక్కు లేదు

పాములపాడు : ప్రచారం చేస్తున్న నాయకులు

(5వ పేజీ తరువాయి...) పోతుల నాగరాజుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెరుగు శివకష్ణ సిఐటియు మండల కార్యదర్శి భాస్కర్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం వెంకటాద్రి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సీనియర్ నాయకులు కేజే శ్రీనివాసరావు విద్యార్థి సంఘాల నాయకులు రాజేష్ అనిల్ మనోహర్ రమేష్ కుమార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** చదువుకున్న మేధావులారా శాసనసభ మండలికి సమస్యలపై పాలకులను ప్రశ్నించే గొంతుకలను గెలిపించండి అని సిఐటియూ జిల్లా నాయకులు వై ఎల్లయ్య, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆర్ ఈశ్వరయ్య పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు. ఈనెల 13వ తేదీన జరుగ బోతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బేతంచెర్ల మండ లంలోని బలపాల పల్లె, హెచ్ కొట్టాల, గోర్లగుట్ట గ్రామాలలో శనివారం నాడు స్థానిక నాయకులు ఎన్వి రమణ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పిడిఎఫ్ బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుడు ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజబాబు, వెంకటరమణ, నరసింహ, యువరాజు, వెంకటేశ్వర్లు, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని నందికొట్కూ రులో టౌన్‌లో సిపిఎం, ప్రజా సంఘాలు ప్రచారం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి, నాయకులు గోపాలకృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు పి వెంకటేశ్వర్లు, బేస్తరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పీపకీర్ సాబ్, ఆంజనేయ లు, జయరాన్ని, నాగన్న, రామ్ రెడ్డి ,ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్, ప్రజా సంఘాల కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో ఉదయం ఏడు గంటల నుండి ప్రచారం చేపట్టారు. ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ అధికార పార్టీ తప్పుడు మార్గాల్లో గెలుపొందేకు అక్రమార్గాలకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రజల పక్షాన నిజాయితీగా పనిచేసే పోతుల నాగరాజును, కత్తి నరసింహారెడ్డిలు గెలిపించుకోవాలని వారు కోరారు. **పాములపాడు :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామన్న, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు హనుమంతులు ఓటర్లను కోరారు. పాములపాడు, మిట్ట కందాల గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు మీ ఓటును ఆలోచించి సమ స్యల పరిష్కారానికి చట్టసభల్లో మాట్లాడే వారికి ఓటు వేయాలని వారు కోరారు. **ఆత్మకూర్:** మండలంలోని కురుకుంద, కొట్టాల చెరువు, వడ్ల రామాపురం, వెంకటాపురం, బైర్లూటి, నల్లగాలువ గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డిలని గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం నరసింహ నాయక్, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుధాకర్ కోరారు.

నందికొట్కూరు: కరపత్రాలను అందజేస్తున్న ఎం. నాగేశ్వర రావు, తదితరులు



పాణ్యం : ప్రచారం చేస్తున్న నాయకులు

బనగానపల్లె: ప్రచారం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ నంద్యాల జడ్జి కోర్టు. నంద్యాల

O.S.NO. 721/2021

M.సుకుమార్. ...వాది

వర్సెస్

కంబపు మాధవ చినపోయినందున అతని వారసులు,
K.చంద్రావతి మరియు ఇతరులు
R4. K. సౌజన్య, వయసు.36.సం॥, తండ్రి. లేట్ K.మాదవ,
H.no.28-816.c1, N.G.O'S.కాలనీ,
బ్రహ్మారెడ్డి టవరు దగ్గర, నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా.
...ప్రతివాది

4వ ప్రతివాది కు నోటీసు ప్రకటన

పై నెంబర్ దావాయందు వాది కి 4వ ప్రతివాది అయినా నీ నుండి బాకీ మొత్తం రాగొరి 4వ ప్రతివాది అయినా నీ పైన దావా దాఖలు చేసి ఉంటున్నరు. 4వ ప్రతివాది అయిన నీకు కోర్టు ద్వారా పోస్టు ద్వారా నోటీసులు పంపినా తీసుకొనందున పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని 29-3-2023 వ తేదీ ఉదయం10-30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకుకొన వలయును లేని ఎడల మీ పరోక్ష మందు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ: 29-3-2023

గొల్ల మద్దులేటి,
వాది పరము అడ్వకేట్
నంద్యాల జిల్లా,
Cell : 9030330002.

ఆహారంలో ఆధునిక పోకడ

- మారుతున్న ఆహార అలవాట్లు
- గ్రామీణ ప్రాంతాలకు నార్త్ ఇండియన్ ఫుడ్
- పానీ పూరి, నూడుల్స్, చికెన్ పకోడికి డిమాండ్
- సమతుల పౌష్టికాహారం తీసుకోవడంలో అవగాహన లేమి

ప్రజాశక్తి - చాగలమర్రి

ఆహారంలో కొత్త కొత్త పోకడలు వస్తున్నాయి. రోజురోజుకు కొత్త రుచుల వైపు జనం పరుగులు పెడుతున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఇతర రాష్ట్రాల వంటకాలు వచ్చి చేరుతున్నాయి. పానీ పూరి, నూడిల్స్, చికెన్ పకోడి వంటివన్నీ మారుమూల గ్రామాలకు చేరాయి. గతంతో పోలిస్తే గుడ్డు, చికెన్ వంటి మాంసాహార పదార్థాల వినియోగంలో మహిళలు ముందంజ వేశారు. పురుషులు మాత్రం ఎక్కువగా పండ్లు, వేపుళ్ళతో కూడిన ఆహార పదార్థాలను ఇష్టపడుతున్నారు. సమతుల ఆహారం తీసుకోకపోవడంతో ఇప్పటికీ మహిళల్లో ఎక్కువ శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. ఎక్కువగా వేపుళ్ళతో కూడిన ఆహార పదార్థాల వల్ల ఒబేసిటీ సమస్య కూడా ఎక్కువగా వస్తుంది. జీవనశైలి జబ్బుల పరంపర కూడా కొనసాగుతుంది. రుచికరమైన వంటకాలు ఎక్కడ దొరుకుతాయో తెలుసుకొని మరీ పట్టణవాసులు, గ్రామీణులు క్యూ కడుతున్నారు. కొత్త రుచుల వంటలను పక్కన పెడితే పోషికాహారంతో కూడిన గుడ్లు, చికెన్, మటన్ వంటి వాటి వినియోగం భారీగా పెరిగింది. రోజువారి కోడిగుడ్లు తీసుకోవడంలో మహిళలు పైచేయి సాధించారు. మాంసాహారం తినే మహిళల సంఖ్య గణనీయంగా పెరిగినట్టు జాతీయా పోషకాహార సంస్థ తేల్చింది. అయినా సమతుల్యమైన ఆహారం తీసుకోకపోవడం వల్ల చాలామంది మహిళలు పురుషుల కంటే ఎక్కువగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. చాగలమర్రి మండలంలో ఎక్కువ శాతం మంది మహిళలు రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారు.

చాగలమర్రిలో పానీపూరి బండి

సమతుల్యత లేక రక్తహీనత : చాగలమరి మండలంలో రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు ఎక్కువ శాతం మంది ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. అవగాహన లేక సమతుల్యమైన ఆహారం తీసుకోలేక పోతున్నారు. రుతుక్రమం, గర్భాదారణ సమయాల్లో ఎక్కువ పోషకాహారం తీసుకోవాల్సి ఉంటుంది. అయితే దీనిపై గ్రామీణ మహిళల్లో అవగాహన లేదు. పైగా గ్రామీణ ప్రాంతాల్లో శారీరక శ్రమ ఎక్కువగా ఉండడం వల్ల ప్రస్తుతం తీసుకునే ఆహారం ఏ మాత్రం సరిపోవడం లేదని జాతీయ పోషకాహార సంస్థ చెబుతోంది.

పట్టణంలోనూ మారిన పరిస్థితులు : చాగలమర్రి పట్టణ ప్రాంతంలో గడిచిన పదేళ్లతో పోలిస్తే ఆహార అలవాట్లలో భారీ మార్పులు వచ్చాయి. మహిళల్లో గుడ్లు, పాలు, చికెన్ పదార్థాలు తినే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.

ఇదే సమయంలో మగవాళ్లు ఎక్కువగా వేపుడు వంటల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికీ రైస్ వాడకం ఎక్కువగా ఉండటం వల్ల జీవనశైలి జబ్బులు అంటే మధుమేహం, రక్తపోటు వాటికి గురవుతున్నారు. చిరుధాన్యాలు రోజు వారి ఆహారంలో తీసుకుంటున్న వారి సంఖ్య మూడు శాతం కూడా లేకపోవడం విష్మయపరిచే అంశం.

ఇంటి వంట ఆరోగ్యకరం

- ఇమ్రాన్ మండల వైద్యాధికారి

ఏ తిండి అయినా నిల్వ ఉంచాలి అంటే అందులో ఉప్పు మోతాదు పెంచాలి. ఈ తిండిని రుచి కోసం నాలుక ఇష్టపడవచ్చు గాని శరీరం ఇముడుచుకోలేదు. పానీ పూరి, నూడుల్స్ వంటి వాటిలో కేలరీస్ ఎక్కువగా ఉంటాయి. కానీ పోషకాహారం ఉండదు. ఇంట్లో వండిన ఆకుకూరలు, కూరగాయల వంటలు అన్ని విధాలా మంచిది. బయట తినే ఫ్రైడ్ రైస్‌లో, ఫ్రైడ్ చికెన్ తయారీకి ఉపయోగించే నూనెలో తేడా ఉంటుంది. దీనివల్ల ప్రమాదకర జబ్బులు వచ్చే అవకాశం ఉంటుంది. ఆరోగ్యం కాపాడుకోవాలంటే ఇంటిలో వండిన ఆహారమే శ్రేయస్కరం.

ఫాస్ట్ ఫుడ్ వైపే ముగ్గు : సనా ముస్కాన్

కాలానుగుణంగా ఆహార నియమాల్లోనూ మార్పులు వచ్చాయి. పూర్వీకులు చిరుధాన్యాలకే ప్రాధాన్యత ఇచ్చేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. అత్యవసరంగా తక్కువ సమయంలోనే తయారయ్యే ఫాస్ట్‌ఫుడ్ వైపే వెళ్లాల్సి వస్తుంది. చికెన్, మటన్ వినియోగం కూడా బాగా పెరిగింది. నూడుల్స్, ఎగ్ రైస్, గోబీ లాంటివి పిల్లలతో పాటు పెద్దలు ఇష్టపడుతున్నారు.

మసాలా ఫుడ్ అంటే ఇష్టం : బాబా

నేను వ్యాపారవేత్తను. ఒకప్పుడు బయటికి వచ్చే ముందు ఇంట్లో చేసిన ముద్ద పప్పు లేదా చట్నీ తిని వచ్చేవాడిని. ఇప్పుడు సమయం లేకపోవడంతో ఇంట్లో చేసింది కూడా తినలేక బయట ఫాస్ట్ ఫుడ్ హెూటలలో గోబీ, ఎగ్ రైస్, గీ రైస్ లాంటి వాటికి అలవాటు పడ్డా. ఇవి మిస్ అయితే ఇక డాబా హెూటల్‌లో చికెన్ బిర్యానీ, మటన్ బిర్యానీ వంటి వాటిని ఆరగిస్తున్నా.

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ నంద్యాల జడ్జి కోర్టు : నంద్యాల

I.A.No. 148/2021

IN

O.S.NO. 721/2021

M. సుకుమార్. ...వాది/పిటిషనర్

వర్సెస్

కంబపు మాధవ చినపోయినందున అతని వారసులు,
K.చంద్రావతి మరియు ఇతరులు
D4 K.సౌజన్య, వయసు.36.సం॥, తండ్రి. లేట్ K.మాదవ,
H.no.28-816.c1, N.G.O'S.కాలనీ, బ్రహ్మారెడ్డి టవరు దగ్గర,
నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా.
...ప్రతివాది/రెస్పాండెంట్

4వ ప్రతివాది /రెస్పాండెంట్ కు నోటిసు ప్రకటన

పై నెంబర్ దావాయందు వాది /పిటిషనర్ కు 4వ ప్రతివాది/ రెస్పాండెంట్ అయినా నీ నుండి బాకీ మొత్తం రాగొరి 4వ ప్రతివాది అయినా నీ పైన అటాచ్మెంట్ కోరి దావా దాఖలు చేసి ఉంటున్నరు. 4వ ప్రతివాది/ రెస్పాండెంట్ అయిన నీకు కోర్టు ద్వారా పోస్టు ద్వారా నోటీసులు పంపినా తీసుకొనందున పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని 29-3-2023 వ తేదీ ఉదయం10-30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకుకొన వలయును లేని ఎడల మీ పరోక్ష మందు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ: 29-3-2023

గొల్ల మద్దులేటి,
వాది/పిటిషనర్ పరము అడ్వకేట్,
నంద్యాల జిల్లా,
Cell : 9030330002.